


# సూర్య

సేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 11 మార్చి 2025


# చివరి ఆయకట్టు వరకు...
# సాగు నీరు అందించాలి
## : నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష





మిగతా 5లో

# ప్రత్యేక అవసరాల పిల్లల కు అన్ని రకాల సాకర్యాలు కల్పనకు కృషి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



● ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య ఫిజియోథెరపీ ● ఇంటి వద్దనే విద్యా సహాయ ఉపకరణాలు. ● ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకార వేతనాల మంజూరు. ● 102 మంది ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉపకారణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.




మిగతా 4లో

# ప్రజావాణి
# 57 దరఖాస్తులు



మిగతా 4లో

# ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి



మిగతా 4లో

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



మిగతా 5లో

# నంగునూరులో 'స్థాపనాచార్య' జైన శిల్పం గుర్తింపు

## కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ పరిశోధన



సిద్దిపేట మేజర్ న్యూస్ : కొత్త తెలంగాణ చరిత్ర బృందానికి చెందిన పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ నంగునూరులో జైన విద్యాకేంద్రం చిహ్నమైన జైన స్థాపనాచార్య శిల్పాన్ని ఆదివారం గుర్తించారు. నంగునూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న శిలా స్తంభాన్ని పరిశీలించి,అది జైన శిల్పమని ప్రాథమికంగా నిర్ధారించారు. గ్రామంలోని ఈ శిల్పంలో జైన గురువు, అతనికి రెండు పక్కల శ్రావకులు, కింద వ్యాస పీఠానికి రెండు వైపులా అతని బోధనలు వింటున్న శిష్యులు కనిపిస్తున్నారు. ఈ శిల్పాన్ని పరిశీలించిన చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ఇది 11,12వ శతాబ్దాలకు చెందిన జైన శిల్పాలలో అరుదైన స్థాపనాచార్య శిల్పం అని తెలిపారు. జైన ధర్మంలో విగ్రహ పూజ రావడానికి ముందు చిహ్నాల ఆరాధన ఉండేది. అందులో ధర్మచక్రం, మాన స్తంభం, శిలా పటం, ఆయగ పట్టాలు, స్తూపాలు, పంచ పరమేష్టి, సిద్ధ చక్రం, అష్ట మంగళాలు, త్రి రత్న, చైత్య వృక్షం, నందీశ్వర ద్వీపం, చరణ పాదుకలు, నిశీధులు, స్థాపనాచార్యలు ముఖ్యమైనవి. జైన సాధువు, పుస్తకం, వ్యాసపీఠం, శిష్యులున్నట్టు చెక్కిన శిల్పాన్ని స్థాపనాచార్య అంటారు. పుస్తక గచ్చ, సరస్వతీ గచ్ఛగా గుర్తించిన ఇలాంటి శిల్పాలు ప్రాథమికంగా 'స్థాపనాచార్య'లే. స్థపతి, చరిత్రకారుడు డా.ఈమని శివనాగిరెడ్డి గారు కూడా ఇదే విషయాన్ని నిర్ధారించారు. గతంలో లభించిన ఆధారాలను బట్టి గ్రామం పెద్ద జైన కేంద్రంగా ఉండేదని తెలుస్తోంది. తాజాగా లభించిన ఈ శిల్పాన్ని బట్టి గ్రామం గొప్ప జైన విద్య కేంద్రంగా కూడా వెలుగొందిదని తెలుస్తోంది.

# పదవ తరగతి విద్యార్థులకు

## పరీక్షా సామాగ్రి అందజేత




సిద్దిపేట మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉప్పరోని గడ్డ గ్రామానికి చెందిన ప్రియాంక 2013–14 సంవత్సరం వరకు తమతో పాటు పదవ తరగతి పూర్తి చేస్తుందన్నారు. తను ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందగా పాఠశాలలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం తన జ్ఞాపకార్థంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. పదవ తరగతిలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎర్ర బచ్చల శ్రీకాంత్, సురేష్, రియాజ్, మహమ్మద్ రఫీ, శేవళ్ల మహేష్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రబాను, శిరీష, సంపత్, కుమార్, చంద్రారెడ్డి, మల్లేశం, నరసింహులు, రవి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, రఫత్, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి: వైద్యాధికారిని డాక్టర్" రజిత



సిద్దిపేట మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గ్రామాలలో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎండ తీవ్రత అధికమవుతున్న క్రమంలో ప్రజలు ఎక్కువగా ఎండలో తిరగకూడదని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదని సూచించారు. ఏదైనా పనులు ఉంటే ఉదయం సమయంలోనే పూర్తి చేసుకోవాలన్నారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవాలని స్కాప్ లేదా కాటన్ టవల్ లాంటివి ఎండ తగలకుండా తలకు కట్టుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు జ్వరం జలుబు దగ్గు లాంటి ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. దీనివల్ల బీపీ పెరిగి హార్ట్ స్ట్రోక్ లాంటివి అటాక్ అయ్యే ప్రమాదాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా గర్భిణీలు చిన్నపిల్లలు బాలింతలు వృద్ధులు ఎండలో తిరగకూడదని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# కార్మికుడి అంత్యక్రియలకు


## కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :బొల్లారం మున్సిపాలిటీలోని ఓల్డ్ బస్తీకి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు నర్సింగరావు (50) గత ఐదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా 10,000 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ను కుటుంబ సభ్యులకు అందజేసేలా చొరవ తీసుకోవాలని కమిషనర్కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు?

## జిల్లా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం – లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోరు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మండల పరిధిలోని ముని దేవుని పల్లి. మన్ సాన్ పల్లి. మహ్మదాపూర్. గంగారం. కొండాపూర్. మల్కాపూర్. రెవెన్యూ శివారులలో వందల ఎకరాలు వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక అనుమతులతో అడ్డ గోలు నిర్మాణ పనులు చేస్తున్న పంచాయతీ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన జిల్లా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. మండల పరిధిలోని వెంచర్లకు గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకున్నా చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి అంతర్గత రహదారులు గ్రామ పంచాయతీకి ఇవ్వవలసిన 10 శాతం భూమిని కూడా కొన్ని వెంచర్లు ఇవ్వకుండా ఎదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నాయి. గత కొన్ని రోజులుగా వార్తాపత్రికలలో అక్రమాలపై వార్తలు ప్రచురించిన జిల్లా స్థాయి అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి మండల పరిధిలోని అక్రమ నిర్మాణాలను తనిఖీ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన నీలం మధు ముదిరాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు చిట్కుల్ గ్రామంలోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి– పూలమాలలు వేసి –ఘనంగా నివాళులు అర్పించిన– నీలం మధు ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ...

మహిళల హక్కుల– సాధనలో ఆమె– కీలక పాత్ర పోషించారన్నారు, మహిళలు చదువుకోవాలని వారికి– చేదోడు– వాదోడుగా నిలుస్తూ– మహిళల హార్దిక అభివృద్ధికి– కృషి –చేశారన్నారు. ప్రస్తుత కాలంలో–ఉన్న– పురుషులతో –పాటు సమానంగా మహిళలు– అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే –ఆ మహానీయురాలు –చేసిన కృషి– కృపతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మరక్షణకు కరాటే అవసరం


## : కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక పట్టణం లోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ లో సోమవారం యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో దుబ్బాక మండలం నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 19 మంది దుబ్బాక పట్టణ విద్యార్థులు విజేతలుగా గెలిచి సర్టిఫికెట్స్ బెల్ట్స్ సొంతం చేసుకున్నారు. బ్రౌన్ బెల్ట్స్ లక్షిత లోకేష్ గ్రీన్ బెల్ట్స్ హర్షవర్ధన్ నిషాల్ ఆరంజ్ బెల్ట్స్ భవ్య శ్రీ అక్షయ అక్షిత అర్చన చరణ్ విహాన్ ఎల్లో బెల్ట్స్ పల్లవి వి అక్షయ అక్షర పి సాత్విక్ బి సాత్విక్ ఆరోవ్ క్రిష్, చైతన్య సాధించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రస్తుత సమాజంలో మహిళలకు చదువుతోపాటు ఆత్మరక్షణ విద్య కరాటే ఎంతో అవసరమని మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ ఉన్నారు.

# అద్దంకి దయాకర్ ఏకగ్రీవంగా ఎం ఎల్ సి గా ఎన్నికైనందుకు హర్షం

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎం ఎల్ ఏ కోట ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ అన్నాను ఎంపిక చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు అహర్నిశలు పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అద్దంకి దయాకర్ అన్నాను గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు. ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎంపికైనందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలుప్రజాపక్షం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నిజాంపేట్ నిజాంపేట మండల కేంద్రంగా సోమవారం రోజున మార్చి 10 సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చదువు నేర్పిన గొప్ప వీరనారి అని కొనియాడారు. ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. ఈ కార్యక్రమంలో డిపి జిల్లా అధ్యక్షులు సంజీవ్, మండల అధ్యక్షులు చంద్రం,



ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, అమర్, బ్యాగరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూమా గౌడ్, శ్రీకాంత్, లింగం గౌడ్, మోహన్ రెడ్డి, రమేష్, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, వినోద్ నాయక్ పంజా శ్రీనివాస్, మంగలి రాజు,కొమ్మాట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల నీటితో రైతుల పంటలను కాపాడాలి

**- ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎకరాకు,₹ 50 వెలు ఇవ్వాలి- సిపిఎం సిద్ధిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో**





సిద్దిపేట మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎండిపోయిన పంటలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి ₹ 50వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. %జూవీ% చేర్యాల మండలం మరియు పట్టణ కమిటీల ఆద్వర్యంలో తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి వాటితో చేర్యాల మండలం మరియు పట్టణంలోనీ చెరువులు,కుంటలు నింపాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం తగు డిమాండ్ల తో కూడిన వినతిత్రాన్ని. స్తానిక గిర్దావర్ రాజేందర్ రెడ్డి కి అందజేశారు, అనంతరం ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా వచ్చిన వెంకట్ మావో మాట్లాడుతు,రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. చేర్యాల మండలం లోని చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందనీ ఆరోపించారు ,రైతాంగాన్ని ఆదుకోవాలనే చిత్త శుద్ది ప్రభుత్వానికి లేదన్నారు. చెరువులు కుంటలు నింపుతే రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 నుండీ 50 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందనన్నారు,మార్చి చివరి నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి వెంటనే దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో %జూవీ% చేర్యాల మండలం కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ మాట్లాడారు, ఈ ధర్నా కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు గొర్రె శ్రీనివాస్, నాగపూరీ కనకయ్య,దర్శనం రమేష్, రేపాక కుమార్, మోకు ఇంద్రారెడ్డి, దొండకాయల సంపత్, ఎండీ కరీం, పట్టణ నాయకులు రాళ్ళబండి భాస్కర్, మూస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, దోనికేల కనక లక్ష్మీ, శాఖ కార్యదర్శులు గుండ్ర రవీందర్,పొన్నబోయిన సిద్దులు, కత్తులనరసింహారెడ్డి, పాల వెంకటేశం,యాదారం బ్రమయ్య,గర్నేపల్లి చంద్రం, బింగి రాయుడు, బోడిగాం నర్సి రెడ్డీ, సహదేవులు, కర్రే బాల్ రాజు, ఇమ్మడి సురేందర్, సుర్న బాలయ్య , అది చంద్రమౌళి, తాండ్ర రాజేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం.. అవయవ దానంలపై అవగాహన కల్పించాలి...

**గోడపత్రికను విడుదల చేసిన లైన్స్ గవర్నర్ నగేష్ పంపాటి**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రక్తదానము, అవయవదానం పై సమాజంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, రెండు దానములు నేటి పరిస్థితుల్లో సమాజంలో చాలా అవసరమని, వీటి అవసరం ఉన్నవారికి సరియైన సమయంలో దొరకనట్లయితే అపాయకరమని లయన్స్ క్లబ్స్ ఇంటర్ నేషనల్ జిల్లా 320 డి గవర్నర్ నగేష్ పంపాటి అన్నారు.. ఆదివారం హైదరాబాదులోని రాగి కన్వెన్షన్ హల్ లో సాయంత్రం జరిగిన లయన్స్ జిల్లా 320–డి 19 వ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్ లో రామాయంపేట లయన్సక్లబ్ చార్టర్ సభ్యులు లయన్ డా. ఏలేటి రాజశేఖర్ రెడ్డి రూపొందించిన తన 18 వ రక్త, అవయవ దాన గోడపత్రిక ను విడుదల చేస్తు ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా రక్త అవయవ దాన ప్రచారానికై తీవ్ర కృషి చేస్తున్నట్లు, దానివల్ల లయన్స్ జిల్లా 320–డి లో విస్తృతంగా రక్తదాన శిబిరం లను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే అవయవదానం కూడా చాలా ప్రాముఖ్యతను పొందిందని, ఎంత ప్రచారం నిర్వయించిన కూడ దాతలు ముందుకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. లయన్స్ తమ తమ క్లబ్ ల ద్వారా రక్త,అవయవ దానాలకు విస్తృత ప్రచారం నిర్వహించాల్సిందిగా కోరారు... ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు, ఏరియా గాట్ లీడర్ ఆర్.సునీల్ కుమార్ తో పాటు ఇతర లయన్స్ నాయకులు లయన్ ఏ. అమర్నాథ్ రావు గవర్నర్ ఎలెక్ట్ , లయన్ ఎం. విజయలక్ష్మి ఫస్ట్ వైస్ గవర్నర్ ఎలెక్ట్ ,లయన్ డిచిపల్లి నరసింహ రాజు సెకండ్ వైస్ గవర్నర్ ఎలెక్ట్ , లయన్ కె. సూర్యనారాయణ జి.ఎల్.టి ఎక్స్టెన్షన్ లీడర్ మరియు ఇతర లయన్స్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఎస్సైగా భరత్ కుమార్ రెడ్డి బాధ్యతలు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తేదీ 10-03-2025 నాడు సి.హెచ్. భరత్ కుమార్ రెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గారు, వికారాబాద్ నుండి బదిలీపై వచ్చి సి.హెచ్. హరి శంకర్ గౌడ్ SIP గారి స్థానంలో కొండాపూర్ పి.యస్ భాధ్యతలు చేపట్టినారు.

# ఘనంగా నిర్వహించిన జిల్లా

## గ్రంథాలయసంస్థ చైర్మన్ జి అంజయ్య జన్మదిన వేడుకలు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మండల కేంద్రమైన రాయికోడ్ చౌరస్తా లో ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య గారి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల మరియు కార్యకర్తల అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తినిపించి శాలువతో సన్మానించి పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, బస్వరాజ్ పటేల్, మాజీ జెడ్పిటిసి సుభాష్ పాటేల్, నాయకులు జ్ఞానేశ్వర్,విట్టల్, పత్రు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-బుస్సాపూర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ**



సిద్దిపేట మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ,20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు మంద పాండు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి, మండల శాఖ నాయకులు గుర్రం అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లయ్య, సత్య నారాయణ, మల్లేశం, మహిళలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలంలోని, వివిధ గ్రామాలలో, పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: వట్టిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. నాగులపల్లి గ్రామ శివాలయం ముందు ,సమ్మక్క సారక్క దేవాలయం ముందు గత పది సంవత్సరాల నుండి బీటి రోడ్డు అద్వాన్నంగా మారినది .మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి వెళ్లడం చేత, బీటి రోడ్డు పనులు పూర్తి చేయించినారు. ఐబి టు మెటల్ కుంట రోడ్డు నుండి పోతుల బొగుడ పెద్దాపూర్ వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు ప్రారంభించినారు. బుడ్డాయిపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభించినారు .మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో, అతని ఆదేశానుసారం ,పనులు ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి తెలిపినారు .ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ

✦ రాయితీ పై ప్రతి ఒక్క దరఖాస్తుదారు కు సమాచారం ఇవ్వాలి

✦ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్ కు ఆమోదించాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: మార్చు 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఆర్డీవోలు,ఎంపీడీవోలు ,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, లేఅవుట్ డెవలపర్ లతో ఎల్ఆర్ఎస్ విధానంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తే 25% వర్తిస్తుందని



జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఇప్పటివరకు ఎల్లారస్ కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలన జరిపి వార్డుల వారీగా, గ్రామాల వారీగా విభజించాలన్నారు. వచ్చిన దరఖాస్తులు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే వచ్చే రాయితీ వివరించాలన్నారు. జీవో నెంబర్ 131 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు ,లేఔట్ల లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్లారస్ విధానంపై అవగాహన కల్పించి 31 లోగా డబ్బులు చెల్లించలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తుదారుడు సమర్పించిన అన్ని వివరాలు సరిగా ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తుదారకు సమాచారం అందించి ఎల్లారీస్ డబ్బులు కట్టించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. దరఖాసుదారుడు తన డాక్యుమెంట్లో ఎల్ఆర్ఎస్ కోసం ఎంత దరఖాస్తు చేసుకున్నాడు, క్షేత్రస్థాయిలో ఎంత అందుబాటులో ఉంది అన్న వివరాలు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి



నిర్ధారించుకోవాలన్నారు క్షేత్ర స్థాయిలో ఉన్న స్థలం డాక్యుమెంట్ లో ఉన్న స్థలం సరిపోలిస్తే వెంటనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించడానికి అనుమతి ఇవ్వాలని డబ్బులు చెల్లించి తమ స్థలాలను క్రమబద్ధీకరించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో వార్డు అధికారులు , ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తో ఒక బృందంగా ఏర్పడి పరిశీలన జరపాలని అన్నారు. మార్చి 31 లోగా ఎల్ ఆర్ఎస్ డబ్బులు పూర్తిగా చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుందన్నారు. ఈరాయితీని సద్వినియోగం చేసుకొని ఇలా దరఖాస్తుదారులందరూ ప్రయోజనం పొందేలా అధికారులు వారికి దరఖాస్దారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ,ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారు ఎంతమంది అన్న వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు ఏవైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారులకు సలహాలు సూచనలు పాటించి పరిష్కరించాలని అధికారులు సూచించారు. మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్ లు ఆర్డీవోలు , ఎంపీడీవోను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు గ్రామాలలో మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో తనిఖీ చేసి అర్హులందరికీ ఎల్లారీస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్ డెవలపర్లు అనుమతులేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి ఎల్లారస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్లు లేఔట్లలో స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జెడ్ పి సి ఇ ఒ జానకి రెడ్డి, జిల్లా రిజిష్టర్ సుబ్బలక్ష్మి, డి పి ఒ సాయి బాబా, ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు.

# ప్రత్యేక అవసరాల పిల్లల కు అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు కృషి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్యా సహాయ ఉపకరణాలు.

✦ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకార వేతనాల మంజూరు. ✦ 102 మంది ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉపకారణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు విద్యను అభ్యసించేలా అనేక రకాల కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణం, సంజీవ్ నగర్ కాలనీ లోని భవిత సెంటర్ లో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష పథకం, అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి అన్ని రకాల సౌకర్యాలు ప్రత్యేక విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్య సహాయ ఉ




పకారణాలు ప్రత్యేక ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలోని అన్ని మండలాలలో దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సేవలు సమగ్ర శిక్ష పతకం విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలలోని మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రతి వారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక



అవసరాల పిల్లలు సాధారణ పిల్లల వలె చదువుకునేలా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలకు చెందిన గుర్తించిన 102 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల కు చెందిన 214 సహాయ ఉపకారణాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సహా అందించిన సహాయ ఉపకరణాలలో వీల్ చైర్లు ,ట్రై సైకిల్లు, చెవిటి మిషన్ , రోలాటర్ ,టి ఎల్ ఎం కిట్లు మొదలైనవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, కనీస స్థాయి సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశం, మండల విద్యాధికారి విద్యాసాగర్, వివిధ మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు ,ఉపకరణాలు పొందిన విద్యార్థులు విద్యార్థులు ,తల్లిదండ్రులు అర్హత పొందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 57 దరఖాస్తులు



**(మొదటి పేజి తరువాయి)** సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించారు.రెవెన్యూ శాఖ 25 ,సర్వే ల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్ ఫెడ్ 01, పంచాయతీ & పి టి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, వివిద శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి

**-టైం బౌండ్‌లో ఫిర్యాదులు,వినతులు పరిష్కరించాలి**

**-60 దరఖాస్తులు స్వీకరణ : ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్**



**(మొదటి పేజి తరువాయి)** మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజావాణి అర్జీలకు...గుణాత్మక పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు.మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఇంటి.నిర్మాణాలకు నోటీసులు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 14 లో జరుగుతున్న ఇంటి నిర్మాణానికి నోటీసు జారీచేశారు, ఈ సందర్భంగా గ్రామ సెక్రెటరీ కల్పన మాట్లాడుతూ ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన చర్లపల్లి నాగరాజు అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల ఇంటి నిర్మాణం విషయం తెలుసుకున్న సోమవారం ఇంటి నిర్మాణాలు నిర్మించుటకు అనుమతులు లేవని ఆమె తెలిపారు.

# వరి పంట పొలాలకు సాగు నీరు అందక ఎండిపోతున్నా పట్టించుకోరా..?

## ● రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి స్పష్టత లేదు ● పంటలుఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ● కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్త శుద్ధి లేదు

## : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేటమేజర్ న్యూస్ : దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని దుబ్బాక మండలములో పంట పొలాలకు నీళ్లు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అచ్చుమాయపల్లి ఎండిపోయిన వరి పంటను సోమవారం ఆయన పరిశీలించిన అనంతరం కెనాల్ పనులు గత ఆరు నెలల నుండి అధికారులకు కాంట్రాక్టర్ కు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పనులు చేయకపోవడం వలన రైతుల పంట పొలాలు ఎండిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పొలాలను రక్షించే పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు.కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి దున్నపోతు మీద వాన పడ్డట్టు కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. సుమారు 30 గ్రామాల ప్రజలు తమ సొంత డబ్బులు చందాలు వేసుకొని రెండు హిటాచీలు పెట్టి కెనాల్ పనులు ప్రారంభించారంటే అర్థమవుతుంది. ప్రభుత్వానికి రైతల మీద ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని ఆయన అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ ప్రభుత్వానికి ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి చేతులెత్తి దండం పెడుతున్న మా రైతులను ఆదుకోండి కనీసం ఇప్పటికైనా హైదరాబాద్ సెక్రటేరియట్లో పనులు మానుకొని ఎమర్జెన్సీగా దుబ్బాక నియోజకవర్గం కాల్వల పైన సిద్దిపేట కెనాల్ నుండి వచ్చే ఈ మల్లన్న సాగర్ పిల్ల కాలువల పైన సిద్దిపేట కలెక్టర్ తో ఒక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ నియోజకవర్గ రైతుల పట్ల సానుకూలంగా స్పందించి అధికారులతోనే వెంటనే మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం కెనాల్ పనులు పరిశీలించి అర్ధ రహితంగా ఉన్న



పనులను కచ్చితంగా పనులు పూర్తయ్యే విధంగా సహకారం చేస్తా అని హామీ ఇచ్చిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కెనాల్ పనులను పరిశీలించడంలో పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

## ◆ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ◆ సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి ◆ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ◆ సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి అని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై లినీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఅదనపు కలెక్టర్ నగేష్ , ఏఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,మున్సిపల్ కమిషనర్లు, లతో కలిసి జిల్లా కలెక్టర్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని,



సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో సమావేశమై తగు సూచనలు సలహాలు అందిస్తూ ఇరిగేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు కచ్చితంగా క్షేత్రస్థాయిలో ఉండాలని, వరి పంట సాగునీరు అందించేందుకు వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు.రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ వినయ్, నీటిపారుదల శాఖ ఈఈ, శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు మున్సిపల్ సిబ్బంది సస్పెన్షన్

## – 17 మంది సిబ్బందికి శోకాజ్ నోటీసులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటి పన్నులు, కుళాయి బిల్లులు వసూలులో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు మున్సిపల్ సిబ్బందిని సస్పెన్షన్ చేస్తూ 17 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సిబ్బంది రివ్యూ మీటింగ్ లో మున్సిపల్ సిబ్బంది బిల్ కలెక్టర్లు ఆయా వార్డులలో నిర్ణీత టార్గెట్ ను రీచ్ అయ్యేలా ప్రణాళిక ప్రకారం బిల్లులు వసూలు చేయాలని 100% ఇంటి పనులు కులాయి బిల్లులు వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మున్సిపల్ సిబ్బందికి, కమిషనర్లకు ఆదేశించి ఆదేశించారు. జిల్లాలో మున్సిపల్ సిబ్బంది బిల్ కలెక్టర్ల పనితీరులు మార్పు రాకపోవడంతో జిల్లా కలెక్టర్ సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టారు. జిల్లాలోని ఇద్దరు బిల్ కలెక్టర్లను సస్పెన్షన్ చేస్తూ మరో 17 మందికి షోకాజ్ నోటీసులను సోమవారం కలెక్టర్ జారీ చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీకి చెందిన బిల్ కలెక్టర్ ఖుర్షీడ్ హమ్మద్, సదాశివపేట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ శ్రీకాంత్ లను సస్పెన్షన్ చేస్తూ, జిల్లాలోని పలు మున్సిపాలిటీలకు చెందిన 17 మందికి షోకాజు నోటీసులను జారీ చేశారు. సుకాజు నోటీసులు అందుకున్న వారిలో సదాశివపేట మున్సిపల్ మేనేజర్ ,బిల్ కలెక్టర్ అనిల్,జహీరాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంజీవ్, బిల్ కలెక్టర్ సాయి స్వరాజ్, సంగారెడ్డి మునిసిపల్ కమీషనర్, మున్సిపాలిటీ ప్రశాంత్, బిల్ కలెక్టర్ షోహెల్, హరి, ఇక్బాల్ , తెల్లాపూర్ మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ రామకృష్ణ లకు షోకాస్ నోటి జారీ చేశారు. ఇబ్బంది పనితీరులు మార్పు రాకుంటే కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి హెచ్చరించారు. ఈ



నెలాఖరులోగా 100% ఇంటి పనులు, కులాయి బిల్లులు వసూలు చేసేలా మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు సిబ్బందితో రివ్యూ నిర్వహిస్తూ పన్నులు వసూలు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారి చేశారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 54 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలవిహార్ పనులను పరిశీలించిన





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్ లో చివరిదశలో జరుగుతున్న అభివృద్ధి,సుందరీకరణ పనులను పరిశీలించడం జరిగింది.త్వరలోనే పనులు పూర్తి కానున్న సందర్భంగా ఇంకా పార్క్ అభివృద్ధి లో మిగిలి ఉన్న కాంపౌండ్ వాల్,ఓపెన్ జిమ్,లైటింగ్ కొరకు నిధులు మంజూరు అయ్యాయి అని టెండర్ దశలో ఉన్న అని,త్వరలోనే అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులో తెచ్చి,ప్రజలకు ఎంతగానో ఉపయోగదాయకంగా మారుస్తా అని కార్పొరేటర్ గారు తెలుపడం జరిగింది.ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతాం అని కార్పొరేటర్ గారు హామీ ఇవ్వడం జరిగింది.వారితో స్థానిక నాయకులు ఐలాపూర్ ఐలేష్,ఎల్వర్తి మల్లేష్,పీటర్,సామ్రాట్,బైకన్ నవీన్ యాదవ్,రవి,సత్యనారాయణ తదితరులు.

# నేటి ఆరెకటిక సమావేశానికి తరలి రావాలి

- ఆరెకటిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గజబింకర్ మక్కాజీ
- బీసీ డి నుండి బీసీ ఏ కి మార్చాలి
- వయోవృద్ధులకు పెన్షన్ మంజూరు చేయాలి
- యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి
-ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- వీడిసి విదానాన్ని రద్దు చేయాలి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సాయంత్రం 4.00 గంటలకు పలు డిమాండ్ ల సాధన కోసం నిర్వహించే ఆరెకటిక సమావేశానికి తరలి రావాలని ఆరెకటిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గజబింకార్ మక్కాజి సోమవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పిలుపు నిచ్చారు. ఆరెకటిక సమావేశానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు సభకు హాజరు కానున్నట్లు తెలిపారు. భారీ సంఖ్యలో ఆరెకటికే ముద్దుబిడ్డలు, యువతీ ,యువకులు, మేధావులు ,మహిళలు సభకు హాజరయ్యి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు .ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వీడిసి విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. రూపాయలు 500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని కోసం ఒక జీవోను విడుదల చేయాలని కోరారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాల్సిందిగా కోరారు. వృత్తి యందు జీవనాన్ని గడిపినటువంటి వయోవృద్ధులకు పింఛన్ రూపంలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ డీ నుండి బీసీఏ కి మార్చాలని దాని కోసం ప్రత్యేక జీ. ఓ అమలు పరచాలని అన్నారు. ప్రత్యేక హాస్టలను అరికటికే బిడ్డలకు మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



వైన్ షాప్ టెండర్లు 30% రిజర్వేషన్ కల్పిస్తూ జీవోలు అమలుపరచాలని అన్నారు.

# హెూరాహెూరీగా సాగిన టెంకాయల, పూజ సమాగ్రి దుకాణాల వేలం పాట



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మండల కేంద్రమైన రాయికోడ్ లోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయ ఆవరణలో రెండు సంవత్సరాలు టెంకాయలు, పూజసమాగ్రి దుకాణాల ఏర్పాటుకు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఈఓ శివారుద్రప్ప ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం వేలం పాటను నిర్వహించారు, పలువురు వేలంలో పాల్గొని హెూరాహెూరీగా పాట పాడారు,చివరికి 1,60,000/-(ఒక లక్ష అరవై వేలు) రూపాయలకు టేకురి సందీప్ స్వామి దక్కించుకున్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఈఓ శివారుద్రప్ప , కమిటీ సభ్యులు గువ్వ భీమన్న,పెద్దబగిలి బసంత్ రావు,ఉప్పరి విఠల్, బోయిని నర్సయ్య,జొన్నడా దత్తురెడ్డి,టేకురి వీరయ్య స్వామి,గ్రామ పెద్దలు,యువకులు మరియు ఆలయ సిబ్బంది, అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా హరితహారం మొక్కలను తొలగింపు

- పట్టించుకోని అధికారులు - మండిపడుతున్న గ్రామ ప్రజలు



సిద్దిపేట మేజర్ న్యూస్: ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాల్లో పచ్చదనం పెంచి ప్రజలకు ఆక్సిజన్ అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో హరితహారం కార్యక్రమం చేపట్టింది.అయితే ప్రభుత్వం ఉద్దేశానికి గండికోడుతూ ఓవ్యక్తి తన స్వార్థం కోసం హరితహారం చెట్లను తొలగించి సొంత పనులు కానిచ్చుకుంటున్నారు.కాగా హరితహారం పథకంలో భాగంగా నాటిన మొక్కలను ఓప్రైవేటు వ్యక్తి తొలగించిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం పట్ల గ్రామ ప్రజలు అధికారులపై మండి పడుతున్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిస్టాపూర్ గ్రామ శివారులో రాజీవ్ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే రోడ్డు పక్కనే ఓవ్యక్తి తనభూమి చుట్టు ప్రహరీ గోడ నిర్మించుకునే క్రమంలో హరితహారంలో నాటిన మొక్కలను ఇలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండానే కొన్నిటిని జెసిపి సహాయంతో తొలగించి మరికొన్నిటిపై కనిపించకుండా మట్టి పోసి కప్పి వేసినట్లు తెలిపారు. దాదాపు 400 అడుగుల దూరం వరకు 50 నుండి 80 వరకు మొక్కల వరకు తొలగించినట్లు గ్రామస్తులు వాపోతున్నారు.హరితహారం మొక్కలను తొలగించే నెల రోజులు అవుతున్న ఆవ్యక్తిపై అధికారులు ఇప్పటివరకు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వం నాటడం కోసం ఖర్చుపెట్టిన లక్షల రూపాయలు బూడిదలో పోసిన మీరు నా వృధా అవుతున్నాయని వాపోతున్నారు.ఈ విషయంపై సంబంధిత ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శివయ్య వివరణ కోరగా గతరెండు సంవత్సరాల క్రితం నాటిన మొక్కలను తొలగించిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. తొలగించిన మొక్కల స్థానంలో తిరిగి అట్టి భూమి యజమానితో మాట్లాడి కొత్త మొక్కలను నాటిస్తానని తెలిపారు.

# సంగమేశ్వర ప్రాజెక్టు కై ఇక పోరుబాట

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సంగమేశ్వర ,బసవేశ్వర ప్రాజెక్టు నిర్మించకపోతే త్వరలోనే పోరుబాట ప్రారంభించినట్లు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ తెలిపారు సోమవారం మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధప్ప నూతన గృహప్రవేశానికి హాజరై అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులతో 2 లక్షల 47 ఎకరాలకు భూమి సస్యశ్యామలం కావాలనే సదుద్దేశంతో మహత్తరమైన నటువంటి కార్యక్రమం నిర్వహించారు. ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి నియోజకవర్గ రైతులకు ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులను ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు కలిగించే ప్రాజెక్టును త్వరలో ప్రారంభం చేయకుంటే రైతులతో కలిసి పోరుబాట ప్రారంభిస్తానని ఆయన అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్ , బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్,వరం వైస్ చైర్మెన్ తుకారాం, పిఎసిఎస్ ఇందూర్ చైర్మన్ హనుమంతు, మాజీ సర్పంచులు శంకర్ ,కిష్టారెడ్డి, అడివయ్యా, ఎంపీటీసీ విష్ణువర్ధన్, నిరంజన్ నాయకులు బసవరాజ్ పటేల్ ,మల్లు పటేల్, యూత్ అధ్యక్షులు అంజి మండల నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే ఘనంగా నివాళులు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నాడు రామాయంపేట పట్టణంలోని పూలే విగ్రహాల చెంత ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అలాగే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి అనేక ప్రయత్నం చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియా డా రు. అలాగే మహాత్ములు చూపిన బాటలో యువత నడుస్తూ చెడు మార్గాన్ని వదిలిపెట్టి సన్మార్గంలో నడుస్తూ మంచి లక్షణాలను అలవాటు చేసుకొని మంచి యువకులుగా ఎదగాలని, సమాజానికి మన వంతుగా ఎంతో కొంత సహాయం చేయాలని, మహనీయుల ఆశయాలను పునికిబుచ్చుకొని మన చుట్టూ ఉన్న ప్రాంతమునకు, ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్రమైన గంగా రాములు , సుంకోజు దామోదర్ , అల్లాడి వెంకట్, శశికాంత్ , గుగులోతు సురేష్, రెడ్డమైన నరేష్ , దేవుని రవి, పిట్ల శ్రీశైలం, పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు

## మండల నాయకుల ఆశీస్సులు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన పిల్లోడి విమలమ్మ దశరథ్ కుమారుడు విట్టల్ నిఖిత వివాహం ఆదివారం నాడు సిరూర్ గ్రామంలో రంగ రంగ వైభవంగా వివాహ వేడుక జరిగింది ఈయొక్క వివాహ వేడుకల్లో మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈయొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మండల మాజీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ బాసిత్ పటేల్, నాయకులు విట్టల్, జ్ఞానేశ్వర్, పాండు, నాగయ్య, ఖదీర్, మనీల్, అంబదాస్, మరియు బంధు మిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పోతిరెడ్డిపల్లి లో సి.సి. రోడ్డు పనుల ప్రారంభం



సిద్దిపేట:మేజర్ న్యూస్: చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కొరకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి చొరవతో పది లక్షల రూపాయల ఎన్. ఆర్. జి. యస్. నిధులతో, 25 లక్షలు అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం, ఎస్సీ సబ్ ప్లాన్ ఐదు లక్షలు పనులను గ్రామానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు మంజూరు చేయించడం జరిగింది అలాగే సి సి రోడ్డు పనుల ప్రారంభోత్సవం చేయడం జరిగింది ,చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి చేర్యాల కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెపు మహేష్ తలపెల్లి రమేష్ చేర్యాల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూమని బాలరాజు ఆరుట్ల వినీత్ గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకటస్వామి జింకల మోహన్ రామ్ తిరుపతి చిన్నల వెంకటేశం సు ఇప్పుడు నరసయ్య అంబర్ల యాదగిరి జిల్లా వెంకటేశం రాకేష్ పోతురాజు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు

## గౌరవ వందనం స్వీకరణ

## తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్ ఐపియస్., ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్ కు చెందిన ఐపియస్. స్వస్థలం ఆరా పట్టణం, బోజ్పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం అదనపు.ఎస్పీ గా, భద్రాద్రి కొత్తగూడెం ఓ.యస్.డి గా భాద్యతలు నిర్వర్తించారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన





సమావేశంలో జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్యూటి పరంగా లేదా పర్సనల్ గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సివిల్ తగాదాలలో తల దూర్చకూడదని, చట్టానికి అనుగూణంగా నడుచుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. శాంతి భద్రతల రక్షణలో 24x7 జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో క్రిమినల్, యం.ఓ నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, ఎ.ఓ ఇ. కళ్యాణి, డియస్పీ లు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు స్టీల్ వాటర్ బాటిల్స్ నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

## - ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ డిఈఓ రాధా కృష్ణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మనం అశోక్ నగర్ వారి సౌజన్యంతో సోమవారం రేగోడు కస్తూరిబా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్ లోని బాలికలకు స్టీల్ వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్, పెన్నులు మెదక్ డిఈఓ రాధా కృష్ణ చేతుల మీదుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సెక్రెటరీ డాక్టర్ హెచ్ఎస్ నాగభూషణ, ట్రెజరర్ సిద్ధ సూర్య ప్రకాష్ రావు లు బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భానూరి నర్సింలు, సభ్యులు మనోజ్ కుమార్, ఎంఈఓ గురునాథ్, కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల, కేజీబీవీ ఎస్ఓ స్వయంప్రభ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, సిఆర్పి సంతోష్ కుమార్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, జర్నలిస్ట్ గున్న ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్, నందకుమార్, సత్యం ,వెంకటేశం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ భూ,నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## ఘనంగా సాముహిక కుంకుమ పూజలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక పారుపల్లి వీధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ యాబై ఐదవ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఏకాదశి పర్వదినాన ఉదయం ప్రత్యేక పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.లక్ష్మీ హవనం తదుపరి శ్రీ భూ,నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.సాయంత్రం నిత్య హవనంతో పాటు సాముహిక కుంకుమ పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మెదక్ మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ,గంప మహేందర్,ఎన్ ఆర్ ఐ గాడిపల్లి రఘువర్దన్ రెడ్డిలు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సంధర్భంగా ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి.అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమాల్లో సమితి గౌరవ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు.మంగళవారం ఉదయం సుదర్శన నారసింహ హవనం,మహా పూర్ణాహుతి,కలశ ప్రోక్షన,లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం శ్రీ భూ,నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బాలాజీ ఫౌండేషన్ అధ్యక్షులు బలరాం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ "బలరాం" ఆత్మీయులతో కలిసి శుభాకాంక్షలు తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంతోష్ యాదగిరి గోపాల్ రెడ్డి వెంకటరామిరెడ్డి మహేష్ గారు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలపుర్ హెచ్ పి పెట్రోల్ డీజిల్ బంకులో అంతా కల్తీమయం

## - మోసానికి భారీ మూల్యం అక్షరాల లక్షా యాభై వేల రూపాయలు - నష్ట పరిహారం చెల్లించాలని వినియోగదారుని డిమాండ్ - సంబంధిత అధికరులు తక్షణమే స్పందించాలనీ - బాధితుడు సివిల్ సప్లై శాఖలో పిర్యాదు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రాయిలాపూర్ హెచ్ పి పెట్రోల్ డీజిల్ బంకులో అంతా కల్తీమయంతో వినియోగదారులను మోసం చేస్తున్నారని సదరు బాధితుడు కౌడిపల్లి కి చెందిన చంద్రం కృష్ణా గౌడ్ ఆవేధం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి మండలం రాయిలాపుర్ గ్రామంలో గల హేచ్ పి హిందూస్తాన్ పెట్రోలియం బంకులో కౌడిపల్లి గ్రామానికి చెందిన చంద్రం కృష్ణా గౌడ్ ఈ నెల ఎడవ తేదీన శుక్రవారం సాయంత్రం సదరు బంకులో తన వోక్స్ వ్యాగన్ జెట్టా కారులో రెండువేల రెండువందల రూపాయల డీజిల్ పోసుకొని హైదరాబాద్ కు వచ్చానని తెలిపారు. మళ్లీ తన కారును ఏక్కడ నడపలేదని మరియు డీజిల్ కూడా ఎక్కడ పోయించలేదని తిరిగి మళ్లీ కౌడిపల్లి గ్రామానికి ఆదివారం ఉదయమే బయలు దేరి వస్తుండగా కౌడిపల్లి మండల పరిధిలోని అంతరం గ్రామం శివారులో అకస్మాత్తుగా తన కారు ఆగినట్లు సదరు బాధితుడు వివరించాడు. ఆచర్యపోయి ఏమైదంని చూడగా ఎంత ప్రయత్నించిన కార్ స్టార్ట్ అవ్వలేదు. వెంటనే సంబంధించిన కార్ కంపెనీకి విషయం వివరించి హైదరాబాద్కు టోచన్ సహాయంతో తీసుకువెళ్ళడం జరిగింది.మెకానిక్ అంతా క్షుణ్ణంగా పరిశీలించగా ఇంజన్లోని హెడ్ వాల్స్ చెడిపోయాయని ఇది కేవలం డీజిల్ లో నీళ్ళ శాతం మరియు ఇతర కెమికల్స్ కలిసి ఉండవచ్చని అందుకే ఇంజన్ జాం అయ్యి ఆగిపోయిందనీ తెలిపారనీ బాధితుడు ఆరోపించారు. సుమారుగా లక్షా యాభై వేల రూపాయలు రిపేరు నిమిత్తం ఖర్చు అవుతుందనీ సదరు కార్ షోరూం తెలిపినట్లు బాధితుడు వివరించాడు. ఇంత మోసం చేస్తున్న సదరు డీజిల్ బంకు యజమాన్యం పై స్థానిక కౌడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎస్ ఐ రంజిత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకునీ డీజిల్ నీ పరిశీలించి బంకు వారి





నుండి కొన్ని వివరాలను సేకరించినట్లు తెలిపారు. కాగా ఈ విషయం వెంటనే జిల్లా కలెకటరేట్ లో దీనికి సంబంధించిన సివిల్ సప్లయ్ శాఖా ఉంటుందని అక్కడ కూడా పిర్యాదు చేయాలని సదరు బాధితునికి సూచించారు. అలాగే పూర్వాపరాలు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బాధితుడు






మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలోనీ సివిల్ సప్లయ్ శాఖలో పిర్యాదు చేయడం జరిగిందని వెంటనే స్పందించిన అధికారులు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈరకంగా వినియోగ దారులను మోసం చేస్తున్నారనీ ఈ మోసానికి నాకు ప్రతిఫలంగా అక్షారాల లక్షా యాభై వేల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది ఇంత భారీ నష్టం తెచ్చిన వారిపై సంబంధిత సివిల్ సప్లయ్అధికారులు వెంటనే స్పందించిన చర్య తీసుకోని నాకు తగు న్యాయం చేయాలని సదరు బాధితుడు కౌడిపల్లి చెందిన చంద్రం కృష్ణా గౌడ్ ఈ సందర్భంగా ఆవేధం వ్యక్తం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం

## - పేద విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్య - గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరి : డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో మాత్రమే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పిడిచెడ్ లో సిసి రోడ్డు నిర్మాణం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో కుల గణన చేపట్టి బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తుండగా, ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు నిలిచిన వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, పక్కా భవన నిర్మాణాల కోసం రూ 11 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన మేర నిధులు మంజూరీ చేస్తుండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్, లక్ష్మారెడ్డి, సుఖేందర్ రెడ్డి, రీడెం శ్రీనివాస్ రెడ్డి, అక్కరం యాదగిరి, కర్ణకార్ రెడ్డి అమెరిందర్ రెడ్డి, డప్పు గణేష్, అజ్గర్ మాజీ సర్పంచ్ రాములు, నాయకులు.

# నూతన ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారినీ మర్యాపూర్వకంగా కలిసిన బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా మరియు ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కమిటీ సభ్యులు అందరు కలిసి సొమవారం నాడు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ గోదావరి అంజిరెడ్డి మరియు బిజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా మరియు ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్ మెదక్ పార్లమెంట్ సోషల్ మీడియా కో- కన్వీనర్ వెంకట్ గౌడ్ మరియు బిజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో- కన్వీనర్ దేవేందర్ చందపురం మరియు బిజేపీ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పాండురంగరెడ్డి మరియు బిజేపీ పార్టీ నారాయణఖేడ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శరణప్పా మరియు కో కన్వీనర్ మహాదేవ్ మరియు బిజేపీ పార్టీ వట్టిపల్లి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్ మరియు బిజేపీ పార్టీ మానూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ మరియు బిజేపీ కార్యకర్తలు మహేష్ గౌడ్ మరియు రాజాగౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్ మాట్లాడతూ గ్రాడ్యుయేట్ల తరుపున నిరుద్యోగ భృతి ,జాబ్ క్యాలెండరు రిలీజ్ మరియు గ్రాడ్యుయేట్ కి సంబంధించిన సమస్యల గురించి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతామని వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

# ఘనంగా మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రజక కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మడేశ్వర శీతల దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మడేలేశ్వర శీతలదేవి లా కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడేలేశ్వర శీతల దేవి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని ఆ స్వామివారి కృప గ్రామస్తులపై ఉండాలన్నారు. స్వామివారి కల్యాణం అనంతరం రజక కుల సభ్యులు అన్నదాన కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమంలో రజక కుల సభ్యులుబాలఏల్లయ్య, రాజయ్య,బాలమల్లయ్య, ముత్తయ్య,భూమయ్య, డబ్బాలురోటి నర్సింలు, బాలయ్య,నర్సింలు, వెంకటయ్య, భైరయ్య,చంద్రం, రాజు,తదితరులుపాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా విద్యా బోధన చేయాలి... జిల్లా విద్యాధికారి రాధా కిషన్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధన అందించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని బాలుర ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆన్లైన్లో విద్యార్థులు రాస్తున్న పరీక్ష విధానాన్ని ఆయన పరిశీలించారు.. పెద్ద శంకరంపేట మండలంలో మూడు పాఠశాలల్లో రెండవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.. సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధన అందించడం వల్ల విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారని వివరించారు.. పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాలని ఆయన పేర్కొన్నారు.. 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం.. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ విట్టల్.. ప్రధానోపాధ్యాయులు మారుతి.. ఎస్ ఆర్ జి ప్రసన్నకుమార్ సిసిఓ సంగమేశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
సిద్దిపేట, అర్బన్, నారాయణ్‌రావు పేట, తొగుట, రాయపోల్, దౌల్తాబాద్, జగదేవ్ పూర్, ములుగు, వర్గల్, దూళ్మిట్ట, అక్కెన్నపేట, హుస్నాబాద్
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెం.
8985995471/9949922815
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# నాణ్యతలేని సిసి రోడ్లు

## - స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గాడి తప్పుతున్న గ్రామాలు - గ్రామాల్లో మంచినీళ్ల ఎద్దడి - మొత్తం డస్ట్ తోనే రోడ్లు వేస్తున్నారు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సిపిఎం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెర్పోల్ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికై సోమవారం పర్యటన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ..

గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన వలన అభివృద్ధి కుంటుపడిందని కనీస సౌకర్యాలు అయినటువంటి మంచినీళ్లు లేకపోవడం విడ్డూరమని అన్నారు. మురికి కాలువలు శుభ్రంగా లేకపోవడం వలన దోమలు పెరిగి ప్రజలకు జబ్బులు వచ్చే పరిస్థితి ఉందని వెంటనే శుభ్రపరచాలని అన్నారు. మురికి కాలువల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ప్రజలు తిరిగేటువంటి చోట్లల్ల పైకప్పులు కూలిపోయి చీకట్లో ప్రజలు మోరికి కాలువల్లో పడుతున్నారని పైకప్పుల నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీలో ప్రతి వారం ప్లేసిప్పు ఇవ్వాల్సి ఉన్నా 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్న పే స్లిప్పులు కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీలో 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఎండలు ముదురుతున్న సందర్భంగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది కనుక టెంట్లో మంచినీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పని ప్రదేశంలో ఉంచాలని అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతులు గగ్గోలు పెడుతున్నారని ప్రతి రైతుకు రుణమాఫీ వెంటనే చేయాలని రైతు భరోసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ భరోసా పథకం కింద భూమి లేనటువంటి పేదలకు 12 వేల రూపాయలు ఇవ్వలేదని ఈ గ్రామంలో భూమి లేనటువంటి కూలీలు ఉన్నారని వారందరికీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య,వెంకటేశం, సుదర్శన్,రాజు,అనసూయ, నాగమణి, ఎల్లయ్య, రాజ్ కుమార్, విజయ్, ఆంజనేయులు, రమేష్, లక్ష్మయ్య ,శ్రీశైలం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

## - ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న అతిథులు : డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీజీఐఐసీ చైర్మన్ సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాన్డేట్ నీలం మధు ముదిరాజ్ కలిసి హాజరయ్యారు. బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... తను నమ్ముకున్న భక్తులు నమ్ముకున్న ఆపదలో ఆదుకునే దేవుడు శ్రీ బొంతపల్లి వీరభద్ర స్వామి అని నూతన ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ బాధ్యతలు నాకు అప్పజెప్పినందుకు వారికి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలుపుతూ, దేవాలయ అభివృద్ధికి కమిటీ తన మద్దతు ఎల్లవేళలా ఉంటుంది అని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో ముందు ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధారాణి, పీసీసీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ, చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, సుంకరబోయిన మహేష్ , డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి: మైనంపల్లి హనుమంతరావు



సిద్దిపేట మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు మైనంపల్లి హనుమంతరావు.సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ మాజీ శాసనసభ్యులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు.స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తూముకుంట నర్సారెడ్డి,మార్క సతీష్ గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీలు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా కృషిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ఐకమత్యంతో కృషి చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు మైనంపల్లి హనుమంతరావు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతి పార్టీలో అంతర్గతంగా విభేదాలు ఉంటాయని ఆ విభేదాలు లోలోపలే మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలి కానీ సామాజిక మాధ్యమాల్లో చర్చలు చేయొద్దన్నారు. పార్టీ సీనియర్ కార్యకర్తలకు అన్యాయం చేయదని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జెండా మోసి అక్రమ కేసులకు గురి అయిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయొద్దని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే వేరే పార్టీలకు అనుబంధంగా వ్యవహరిస్తూ కోవర్టులుగా తయారైన వారికి గట్టిగా బుద్ధి చెప్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కులం మతం అనే సంబంధం లేకుండా అందర్నీ ఆదరిస్తుందని గౌరవిస్తుందని తెలిపారు. ఆ గౌరవ మర్యాదలు కాపాడుకోలేని నాయకులు ఎంతటి వారైనా సరే కోవర్టులుగా తేలితే మాత్రం వారి మత విశ్వాసాల ప్రకారమే ప్రమాణం చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తాను కూడా వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేశానని రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ ఎవరిని గుర్తించినా,సూచించినా తాను మద్దతుగా నిలబడి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

## ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ను ప్రారంభించిన

### తూప్రాన్ సి.ఐ రంగ కృష్ణ




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: తూప్రాన్ పట్టణంలో మహిపాల్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్.కే.ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ను సిఐ రంగ కృష్ణ, ఎస్. ఐ2 యాదగిరి తో కలిసి సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రిక్ బైక్ ను స్టార్ట్ చేసి నడిపించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ రంగ కృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డీజిల్, పెట్రోల్ వాహనాలు పూర్తిగా అంతరించి పోయి కాలుష్య నివారణ కోసం అందరూ ఎలక్ట్రిక్ చార్జింగ్ బైక్ లను వాడుతారని తెలిపారు. డీజిల్ పెట్రోల్ వాహనాల వల్ల విపరీతమైన పొగ వచ్చి కలుషితమైన కాలుష్యం పొగ వెదజల్లి మానవుల జీవన విధానానికి అవరోధం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ ఐ 2 యాదగిరి, మహిపాల్ గౌడ్, షోరూమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి... కలెక్టర్

### - ప్రతి దరఖాస్తు దారుకు కాల్ చేసి ఎల్.ఆర్.ఎస్. గురించి వివరంగా చెప్పాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ కు దరఖాస్తు కు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియపరచాలన్నారు.మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన కలిపించాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం నాడు జిల్లా కేంద్రంలో గల మెదక్ సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఎల్.ఆర్.ఎస్. పై , ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల అమలు ను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, , మున్సిపల్





అధికారులు, పంచాయతీ సెక్రెటరీ లు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్. ఆర్. ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు.గతంలో లే అవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు. మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని,ప్రతి ఒక్క అధికారి భాద్యత తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించుకొవాలన్నారు. రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ లు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు.కలెక్టరేట్ లో మండల కార్యాలయాల్లో, మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీ ల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీ లలో ఫ్లెక్సీ లు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు.మున్సిపాలిటీ లో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్. ఆర్. ఎస్ పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో అటవీ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు సంగారెడ్డి జిల్లా తొగర్ పల్లికి చెందిన గౌరెల్లి వినోద్ రెడ్డి (33) వంట మనిషి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈనెల 7న ఇంట్లో నుండి బయటకు వెళ్లారు.తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో సోమవారం ఏడుపాయల రెండో వంతెన సమీపంలోని అటవీ ప్రాంతంలో బండపై తలకు బలమైన రక్త గాయంతో ఉన్న మృతదేహం ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి పాపన్నపేట ఎస్సై పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతి చెందింది వినోద్ రెడ్డిగా గుర్తించారు. మృతదేహం తలకు బలమైన గాయం ఉండడంతో అనుమానాస్పద మృతిగా మృతుడి అన్న విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## ఎల్ఆర్ఎస్ రుసుము పై 25% తగ్గింపు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది. కావునా ఇట్టి తగ్గింపు రాయితీ తేదీ: 01-03-2025 నుండి 31 మార్చి 2025 వరకు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ ప్రసాద్ %ాజఎఖ% చవాన్ గారు తెలిపారు. కావున 2020 సంవత్సరములో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31-03-2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఇట్టి 25% రాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా కూడా సద్వినియోగం చేసుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకోగలరు. క్రింద తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు వారి యొక్క దరఖాస్తు ఆన్లైన్ లో ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని అట్టి ధరఖాస్తు ఫీజు ఆన్లైన్ ద్వారా చెల్లించుకోవచ్చు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ ం91 7661807222, ం91 9618083356 కి సంప్రదించగలరు.

## న్యాయవ్యవస్థ ఉన్నంతకాలం తప్పుడు ఆలోచనను మానుకోవాలి"

### సాహసం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో కుల ఉన్మాదం తో ప్రణయ్ ని హత్య చేసిన నిందితులకు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పట్ల "సామాజిక హక్కుల సంఘం" (సాహసం) వర్షం వ్యక్తం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం అన్నారు. అనాగరిక సమాజంలో నాగరికతను కాపాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అదుపు చేయడం కోసం ఈ దేశ ప్రతిష్టను ఈ దేశ ప్రజలను కాపాడడం కోసం ఏర్పాటుచేసిన న్యాయవ్యవస్థ ఇలాంటి తీర్పులను వచ్చినప్పుడు ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా బతుకుతారని న్యాయవ్యవస్థ బ్రతికున్నంత కాలం అసాంఘిక కార్యక్రమాలు చేసే శక్తులకు ఇలాంటి తీర్పులు హెచ్చరికగా ఉంటాయని కులం పేరుతో మతం పేరుతో అల్లకల్లోలం జరుగుతుంటే న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదని ఈ తీర్పు వల్ల మరోసారి రుజువైందని ప్రకాశం అన్నారు.